క్లుప్తంగా

వైఎస్సార్ సీపీకి శెట్టిబలిజ యూత్ మద్దతు



హసన్‌బాదలో సూర్యప్రకాశ్‌కు మద్దతు తెలుపుతున్న శెట్టిబలిజ యువత

రామచంద్రపురం రూరల్: సార్వత్రిక ఎన్నికలకు శెట్టిబలిజ యూత్ అంతా వైఎస్సార్ సీపీ వెంటే ఉన్నారని కె.గంగవరం మండలం యర్రపోతవరానికి చెందిన యువకులు పేర్కొన్నారు. నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాశ్‌ను గురువారం హసన్‌బాదలో ఆయన స్వగృహం వద్ద కలసి మద్దతు ప్రకటించారు. సూర్యప్రకాశ్ మాట్లాడుతూ యువతకు అన్ని వేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా యూత్ ప్రతినిధులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికే తమ సామాజిక వర్గానికి మంత్రిపదవులు ఇవ్వడంతో పాటు, రాష్ట్రంలో అత్యధికంగా సీట్లు కేటాయించి గౌరవించారన్నారు. వైఎస్సార్ సీపీ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని, పిల్లి సూర్యప్రకాశ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు.

మన సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణకు కృషి



కపిలేశ్వరపురంలో హరికథా పాఠశాలలో యోగ్యతా పత్రాన్ని అందజేస్తున్న రామ్మోహన్

కపిలేశ్వరపురం: భారతీయ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్థానిక శ్రీసర్వారాయ ఎడ్యుకేషనల్ ట్రస్టు ట్రస్టీ డాక్టర్ ఎస్‌బీపీపీ రామ్మోహన్ అన్నారు. స్థానిక శ్రీసర్వారాయ హరికథా పాఠశాలలో గురువారం కపిలేశ్వరపురం జమీందారు శ్రీబలుసు బుచ్చి సర్వారాయుడు 133వ జయంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత రామ్మోహన్ జ్యోతి ప్రజ్వలన చేశారు. వేద అధ్యయన ప్రాధాన్యతను వేదపాఠశాల ప్రిన్సిపాల్ తంగిరాల దత్తాత్రేయశర్మ, హరికథా పాఠశాల ప్రాశస్త్యాన్ని కరస్పాండెంట్ ఎస్ఎస్ఆర్ మూర్తి, ప్రిన్సిపాల్ అంగర సింగరాచార్యులు వివరించారు. బుచ్చి సర్వారాయుడు, పాఠశాలల వ్యవస్థాపకులు ఎస్‌బీపీబీకే సత్యనారాయణరావులకు ఘన నివాళులు అర్పించారు. వేద, హరికథా పాఠశాలల విద్యార్థులు నలుగురికి చొప్పున యోగ్యతా పత్రాలను రామ్మోహన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా హరికథా పాఠశాల విద్యార్థులు చేసిన ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కాజులూరు: కాజులూరు, కుయ్యేరు విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు కాకినాడ ఏపీఈపీడీసీఎల్ డీఈ జి.ప్రసాద్ తెలిపారు. గురువారం గొల్లపాలెం మెయిన్ సబ్‌స్టేషన్ ఏఈ ఎం సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 33/11 కేవీ సబ్‌స్టేషన్, మరమ్మతులు, విద్యుత్ లైన్లపై ట్రీ కటింగ్ పనుల్లో భాగంగా ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకూ కాజులూరు సబ్‌స్టేషన్ పరిధిలోని తిప్పరాజుపాలెం, అయితపూడి, ఒంటితాడి గ్రామాలకు సరఫరా ఉండదన్నారు. అదేవిధంగా కుయ్యేరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని దుగ్గుదుర్రు, కుయ్యేరు, రేగుబడవ, చింతల్లంక, ఉప్పుమిల్లి తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపోతుందన్నారు. గృహావసరాలతో పాటు, ఆక్వా, ఇండస్ట్రియల్ ఫీడర్ వినియోగదారులకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

రాయవరం: మండలంలోని రాయవరం, చెల్లూరు విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. ఈ విషయాన్ని ఈపీడీసీఎల్ డీఈఈ వై.విజయానంద్ గురువారం విలేకరులకు తెలిపారు. వార్షిక మరమ్మతుల కారణంగా రాయవరం 11 కేవీఏ సబ్‌స్టేషన్ పరిధిలో రాయవరం, లొల్ల, వెదురుపాక, వి.సావరం, నదురుబాద, మహేంద్రవాడరోడ్, సోమేశ్వరంలో కొంతభాగం, బిక్కవోలు మండలం కొమరిపాలెం, తొస్సిపూడి, కొంకుదురు, పందలపాక గ్రామాల పరిధిలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. చెల్లూరు, మాచవరం, పసలపూడి సబ్‌స్టేషన్ల పరిధిలో ట్రీకటింగ్ కారణంగా విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు.

జగన్నాథగిరిలో నేడు వైద్య శిబిరం

కాజులూరు: ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జగన్నాథగిరిలో జరగనున్న ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గొల్లపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారి ఎస్ సౌజన్య అన్నారు. గురువారం గ్రామంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ సర్పంచ్ కొతాని అచ్యుతాంబ అరుణ ఆధ్వర్యంలో శిబిరం జరుగుతుందన్నారు. కాకినాడ ప్రభుత్వాస్పత్రికి చెందిన వైద్య నిపుణులు రోగులకు సేవలందిస్తారన్నారు. ఉచితంగా మందులు అందిస్తారని చెప్పారు.

జగనన్న విజయం ఖాయం

- ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు
- కపిలేశ్వరపురం మండలంలో హోరెత్తిన వైఎస్సార్ సీపీ ప్రచారం



అంగరలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

కపిలేశ్వరపురం: గత ఎన్నికల మేనిఫెస్టోను 99 శాతం అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయమే ప్రజల విజయమని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోట త్రిమూర్తులు అన్నారు. మండలంలోని వెదురుమూడి, అంగర, పడమర ఖండ్రిక, కపిలేశ్వరపురం, తాతపూడి గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల మీదుగా కార్యకర్తలు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. గ్రామ వీధుల్లో పర్యటిస్తూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయమంటూ అభ్యర్థించారు. ప్రధాన కూడళ్ల లో ఎమ్మెల్సీ తోట మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం 58 నెలలు కాలంలో చేసిన సేవలను వివరించారు. ప్రజలే తమ బలమని, ప్రజలకు తాము సేవకులమని ఎప్పుడూ నమ్మే వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి ప్రజలు మద్దతు పలకాలని కోరారు. మీ ఇంటికి మంచి జరిగిందని నమ్మితేనే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండని, ప్రజలు విజ్ఞతతోనూ, క్షేత్ర స్థాయిలో ప్రజలకు మేలు చేసే నాయకులెవరో ఆలోచించి ఎన్నికల్లో ఓటు వేయాలని కోరారు. జెడ్పీటీసీ పుట్టపూడి అబ్బు, ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి, సర్పంచ్‌లు వాసా కోటేశ్వరరావు, తిరునాతి ఆదిలక్ష్మి, గూటం శ్రావణి, చోడే రామలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు అడ్డాల శ్రీనివాస్, మేడిశెట్టి దుర్గారావు, గొల్లపల్లి సోనియా, శీలం భాస్కరరావు, జిత్తుక వెంకటలక్ష్మి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబు కూడా ప్రచారంలో మాట్లాడారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నక్కా సింహాచలం, వైస్ ఎంపీపీ గుణ్ణం భానుప్రసాద్, మండల సాగు సలహా మండలి చైర్మన్ పుట్టా కృష్ణమూర్తి, నాయకులు తిరునాతి వెంకటేశ్వర్లు, చిల్లా లోవరాజు, కట్టా మురళి, గంగుమళ్ళ రాంబాబు, గూటం సత్యనారాయణ, కొప్పిశెట్టి శ్రీనివాస్, పెద్దింశెట్టి రామస్వామి, యాళ్ళ నాగు, కుడకా వెంకటేశ్వరావు, సంకాబత్తుల స్వామి కాపు, రేలంగి శ్రీను పాల్గొన్నారు.

చంద్రబాబును ప్రజలు నమ్మరు

- రామచంద్రపురం ఎమ్మెల్యే అభ్యర్థి సూర్యప్రకాశ్
- మొగలిపాలెంలో ఎన్నికల ప్రచారం



పాత మొగలిపాలెంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న పిల్లి సూర్యప్రకాశ్

కాజులూరు: నమ్మించి మోసం చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని, ఆయన మాటలు నమ్మి మోసపోయే స్థితిలో ప్రజలు లేరని రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాశ్ అన్నారు. శలపాక శివారు మొగలిపాలెం, బందనపూడి శివారు పాత మొగలిపాలెంలో గురువారం పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో అధిక సంఖ్యలో కాపు సామాజికవర్గానికి చెందిన స్థానిక మహిళలు ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాశ్‌కు హారతులిచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా టీడీపీ పాలకులు ప్రజలను మోసం చేశారని గుర్తుచేశారు. సుమారు 600 హామీలిచ్చి, ఏ ఒక్కటీ నిలబెట్టుకోలేకపోయారని విమర్శించారు. అందుకే 2019 ఎన్నికల్లో ప్రజలు వారికి తగిన బుద్ధి చెప్పారన్నారు. ప్రజా సంకల్ప యాత్రలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలందరికీ పూర్తి స్థాయిలో సంక్షేమ పథకాలు అందిస్తానని హామీఇచ్చి, నవరత్నాల పథకాలను అమలు చేశారన్నారు. చేయగలిగేవే చెబుతానని, చెప్పినవన్నీ చేస్తానని ఈసారి ఎన్నికల్లో జగనన్న ఆర్థిక గణాంకాలతో సహా మేనిఫెస్టోను ప్రకటించారని చెప్పారు. సూపర్‌సిక్స్ పేరుతో చంద్రబాబు తప్పుడు వాగ్దానాలు చేస్తూ, గాలిలో మేడలు కడతానంటూ ప్రజలను మరోసారి వంచించేందుకు ప్రయత్నిస్తున్నాడన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ డేగల తిరుమలవేణి, గ్రామ కమిటీ అధ్యక్షుడు తాడి గనిరెడ్డి, ఆర్ఎంసీ డైరెక్టర్ నల్లమిల్లి ఈశ్వరరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు పితాని సుబ్రహ్మణ్యం, సత్తి శ్రీరామారెడ్డి, కురుపూడి సూర్యనారాయణ, యర్రంశెట్టి శంకరయ్య, ఎంపీటీసీ దడాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మంచి చేసే వాళ్లనే ఎన్నుకోండి



వార్డు ప్రజలతో ప్రత్యూష, శ్రీలక్ష్మి



26 వార్డులో మాజీ కౌన్సిలర్ సత్యవతితో ప్రచారం చేస్తున్న పృథ్వీరాజ్

25, 26 వార్డుల్లో పృథ్వీరాజ్ ప్రచారం

మండపేట: మున్సిపల్ పరిధిలోని 25, 26 వార్డు ప్రజలందరూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జరిగే మంచి చూసి ఓటు వేయాలని, అలాగే ప్రజలకు మంచి చేసేవారిని ఎన్నుకోవాలని ఆ పార్టీ యువనేత తోట పృథ్వీరాజ్ పేర్కొన్నారు. గురువారం ఉదయం వార్డుల్లో పర్యటించి ఎన్నికల ప్రచారం చేశారు. రెండు వార్డుల కౌన్సిలర్లు అమలదాసు లక్ష్మి రుద్రమూర్తి, ముక్కా మేరీస్వరూపారాణి దంపతులను వెంట బెట్టుకుని రెండు వార్డుల్లోని పర్యటించి ఓటర్లను కలుసుకున్నారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ దుర్గారాణి, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గుర్తు పెట్టుకోవాలన్నారు. ఈ ప్రాంతానికి తన తండ్రి తోట త్రిమూర్తులు చేసిన మంచి పనులను గుర్తు పెట్టుకుని మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి చోడే శ్రీకృష్ణ, పార్టీ టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, 30వ వార్డు కౌన్సిలర్ మారిశెట్టి సత్యనారాయణ, నాయకులు ముక్కా దాలయ్య, షేక్ అలీఖాన్ బాబా, సదపతి జయబాబు, సుంకర కిషోర్, సన్నాల ధనరాజు, కనికెళ్ల ప్రసాద్, సాధనాల శివ భగవాన్, దుగ్గిరాల రాంబాబు, లేగా వెంకన్న, జొన్నపల్లి సత్తిబాబు, అడబాల వీరబాబు, పత్రి రాము, గోరు రాంబాబు, లంక సత్యనారాయణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారంలో త్రిమూర్తులు కుమార్తె, కోడళ్లు

వారం క్రితం వరకూ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, ఆయన కుమారుడు తోట పృథ్వీరాజ్‌లు మాత్రమే ఎన్నికల ప్రచారం చేస్తూ ముందుకు వెళ్లేవారు. ఇప్పుడు వారికి త్రిమూర్తులు కుమార్తె, కోడళ్లు తోడవడంతో పట్టణంలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. వైఎస్సార్ సీపీకి మహిళా కౌన్సిలర్లు కూడా ఎక్కువగా ఉండడంతో వారంతా స్టార్ క్యాంపెయినర్స్‌గా నిలిచిన కొట్టు శ్రీలక్ష్మి, తోట ప్రత్యూషలను ముందుకు నడుపుతున్నారు. వీరుకి అందరూ ఘనంగా స్వాగతం పలుకుతున్నారు. గురువారం వారు ఆరో వార్డులో పర్యటించి సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వానికి మరోసారి మద్దతు పలికి ఎమ్మెల్యే అభ్యర్థి తోట త్రిమూర్తులును, ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. నాయకులు కాశిన వెంకటేశ్వరరావు, పిల్లే పద్మ, పి.అమ్మాజీ, బట్టా అరుణ్, కోళ్ల శ్రీనివాస్, లేగా వెంకన్న, ఇనుమర్తి శ్రీశైలం, శెట్టిబలిజ సంఘం అధ్యక్షుడు పంపన శ్రీనివాస్, కౌన్సిలర్లు మలసాని సీతామహాలక్ష్మి, నీలం దగ్గమ్మ సత్తిబాబు దంపతులు, శెట్టి కల్యాణి, 21వ వార్డు ఇన్‌చార్జి కంది శ్రీదేవి, ఎంఎల్ మల్లేశ్వరరావు, సీనియర్ నాయకులు అధికారి శ్రీనివాస్, తాడి రామారావు, మహిళలు పాల్గొన్నారు.

12వ వార్డులో ప్రత్యూష, శ్రీలక్ష్మిలకు అపూర్వ స్వాగతం

మండపేట: పట్టణంలోని 12 వ వార్డులో వారిరువురు పర్యటనను పురస్కరించుకుని వైఎస్సార్ సీపీ నాయకుడు అంజూరి శ్రీనివాస్ చౌదరితో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు.

వైఎస్సార్ సీపీకే మద్దతు ఇవ్వాలి



ప్రచారం చేస్తున్న తొగరు మూర్తి

కె.గంగవరం: ఎన్నికల హామీల్లో 99 శాతం హామీలను నిజం చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేయడానికి ప్రతి ఒక్కరూ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని వైఎస్సార్ సీపీ సీనియర్ కాపు నాయకుడు తొగరు మూర్తి అన్నారు. మండలంలోని కుడుపూరు, శేరిలంక, మసకపల్లి గ్రామాల్లో ఆయన విస్తృతంగా పర్యటించి, ప్రజల మద్దతు కోరారు.

చలివేంద్రం ప్రారంభం

మండపేట: వేసవిలో ప్రజలు, ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఎంతగానో దోహద పడతాయని వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చోడే శ్రీకృష్ణ అన్నారు. గుమ్మిలేరు రోడ్డు సూర్యా గ్రాండ్స్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. తొలి రోజు బాటసారులకు చల్లటి మజ్జిగను అందించారు. కార్యక్రమంలో శెట్టి వీరవెంకట్రావు, కత్తుల హర్ష, కత్తుల నారాయణమూర్తి, దుగ్గిరాల రాంబాబు, అల్లం దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

కె.గంగవరం: మండలంలోని తమ్మాయపాలేనికి చెందిన పినపోతు లక్ష్మి(50) కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ మరణించినట్టు కె.గంగవరం ఎస్సై ఎస్‌కే జానీబాషా గురువారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. లక్ష్మి భర్త నిత్యం మద్యం తాగి ఇంటికి వస్తున్నాడు. అతడిని భయపెట్టి, మద్యం మాన్పించాలన్న ఆలోచనతో గత నెల 25న ఇంట్లో ఉన్న పురుగుమందు తాగింది. అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను ఆస్పత్రిలో చేర్పించగా, చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. ఆస్పత్రి సమాచారం మేరకు ఎస్సై జానీ బాషా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పోలింగ్ స్టేషన్ల తనిఖీ

రాయవరం: మండలంలోని పలు పోలింగ్ స్టేషన్లను ఎన్నికల పరిశీలకులు ప్రదీప్‌కుమార్ గురువారం తనిఖీ చేశారు. మండలంలోని సోమేశ్వరం, మాచవరం గ్రామాల పరిధిలోని పోలింగ్ స్టేషన్లను పరిశీలించి, పరిసరాల్లో తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్, టాయిలెట్స్ తదితర మౌలిక సదుపాయాలు సక్రమంగా ఉన్నాయా? లేదా? అన్న విషయాలపై ఆరా తీశారు. మే 13న సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పోలింగ్ స్టేషన్లలో ప్రక్రియకు అంతరాయం లేకుండా పరిశీలిస్తున్నామన్నారు. ఆయన వెంట తహసీల్దారు ఆర్‌వీ కష్టారావు, ఆర్ఐ పంపన రామారావు, మండపేట రూరల్ సీఐ కె.శ్రీధర్‌కుమార్, రాయవరం ఎస్సై జి.నరేష్ తదితరులు పాల్గొన్నారు.



సోమేశ్వరంలో పోలింగ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న ప్రదీప్‌కుమార్

అన్ని వర్గాలకు అండగా వైఎస్సార్ సీపీ



హసన్‌బాదలో రాట్నం వడుకుతున్న పిల్లి దివ్యశ్రీ, పక్కనే ఎంపీ బోస్

హసన్‌బాద ప్రచారంలో ఎంపీ బోస్

రామచంద్రపురం రూరల్: కులమతాలు, పార్టీల బేధం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు అండగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే నిలిచిందని రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్ అన్నారు. ఎంపీ బోస్ గురువారం హసన్‌బాదలో కోడళ్లు స్వాతి, దివ్యశ్రీ, కూతురు అరుణ, పార్టీ శ్రేణులతో కలసి విస్తృత ప్రచారం చేశారు. హసన్‌బాద చేనేత సహకార సంఘం వద్ద నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాశ్ సతీమణి దివ్యశ్రీ చేనేత నాయకుల కోరిక మేరకు రాట్నం తిప్పి చేనేతలను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు చింతలపాటి శ్రీనివాసరాజు, ఎంపీపీ అంబటి భవాని, సర్పంచ్ నాగిరెడ్డి సతీష్‌రావు, మాజీ సర్పంచ్ గొల్లపల్లి పార్వతి, సర్పంచ్ యల్లమిల్లి సతీష్‌కుమారి, పీఏసీఎస్ చైర్మన్ దంగేటి చినబాబు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ముందుండే వ్యక్తి తోట

- మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసిన దమ్మున్న నేత
- దళితుల చిరకాల వాంఛ నెరవేర్చిన గొప్ప నాయకుడు
- ఎన్నికల ప్రచారంలో చైర్‌పర్సన్ దుర్గారాణి, పట్టాభిరామయ్య చౌదరి



అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించిన చైర్‌పర్సన్ దుర్గారాణి, పట్టాభిరామయ్య, నాయకులు

మండపేట: మండపేట నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్, జ్యోతిబాపూలే, పొట్టి శ్రీరాములు వంటి మహనీయుల విగ్రహాలను మండపేట రోడ్డుపై ఏర్పాటు చేయాలనే ఎన్నో ఏళ్లుగా కలను అడిగిన వెంటనే నెరవేర్చిన దమ్మున్న నాయకుడు తోట త్రిమూర్తులు అని మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ దుర్గారాణి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వేగుళ్ల పట్టాభిరామయ్య చౌదరి పేర్కొన్నారు. 10వ వార్డులో ఆ వార్డు ఇన్‌చార్జి కొప్పిరెడ్డి పద్మావతి, యువనాయకుడు సాధనాల శివభగవాన్‌ల సమక్షంలో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్‌ల విగ్రహాలు స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఎస్సీ కాలనీలకే పరిమితమై ఉండి పోయాయన్నారు. ఆ విగ్రహాలను పట్టణంలో ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించిన ఎస్సీల, ఎస్టీ, బీసీ మైనారిటీ ప్రజల కోరికను నాయకుడు త్రిమూర్తులు నెరవేర్చారన్నారు. ఎస్సీ, బీసీ, మైనారిటీ వర్గాల ప్రజల కోసం కృషి చేసిన తోట త్రిమూర్తులును ఈ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత వుందని గుర్తు చేశారు. అందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి తోట త్రిమూర్తులును, ఎంపీ అభ్యర్థి రాపాకవరప్రసాద్‌ను అఖండ మెజారిటీని గెలిపించాలని పట్టాభిరామయ్య, దుర్గారాణిలు కోరారు. తొలుత అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నమస్కరించిన అనంతరం ప్రచారం మొదలు పెట్టారు. 11వ వార్డు ఇన్‌చార్జి కనికెళ్ల పల్లవీ ప్రసాద్, సన్నాల ధనరాజుతో కలిసి ప్రచారం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శెట్టి కళ్యాణి, నీలం దుర్గమ్మ, అమలదాసు లక్ష్మి, 21వ వార్డు ఇన్‌చార్జ్ కంది నాగశ్రీదేవి, సొసైటీ ప్రెసిడెంటు పెంకే గంగాధర్, నాయకులు సూరంపూడి సత్యప్రసాద్, అధికారి శ్రీనివాస్, కోనాల చంద్రబోస్, విప్పర్తి సింహాచలం, కోళ్ల అయ్యప్ప, దండంగి చినబాబు, కొల్లాటి ప్రవీణ్, వారా చంటి, కొమారపు సూరిబాబు, దండంగి శివ, కొమారపు వెంకట్రావు, గునిపే శ్యామ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాధ్యమయ్యే హామీలిచ్చిన జగనన్న



25వ వార్డులో ప్రచారం చేస్తున్న దివ్యశ్రీ, చైర్‌పర్సన్ శ్రీదేవి తదితరులు

రామచంద్రపురం: అమలు సాధ్యమైన హామీలు ఇచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి సీఎంగా రావాలని, అందుకు ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థి పిల్లి సూర్యప్రకాశ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూర్యప్రకాశ్ భార్య దివ్యశ్రీ, మున్సిపల్ చైర్‌పర్సన్ గాధంశెట్టి శ్రీదేవి తదితరులు కోరారు. పట్టణంలోని 25వ వార్డులో గురువారం ఇంటింటా ప్రచారం చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం గత 58 నెలల కాలంలో చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరిస్తూ, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని అభ్యర్థించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉండాలన్నారు. నవరత్నాల పథకాలను మరింతగా అమలు చేసేలా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోను రూపొందించారని చెప్పారు. అమలు సాధ్యం కాని దొంగ హామీలతో టీడీపీ తన మేనిఫెస్టో ద్వారా మరోసారి మోసం చేసేందుకు యత్నిస్తోందని విమర్శించారు. కౌన్సిలర్లు కేతా సుజాత, కోటిపల్లి లక్ష్మి, నల్లా అంజమ్మ, బొక్కా సత్యనారాయణ, బాసిన నాగమణి, మల్లిడి సాయిలక్ష్మి, పార్టీ పట్టణ కన్వీనర్ గాధంశెట్టి శ్రీధర్, నాయకులు మట్టాబాబులు కోటిపల్లి శివాజీ, జత్తుగ గులాంబాషా, పాకలపాటి గోపీ, జగదీష్, కొసనా ప్రసాద్, సూరంపూడి రాంబాబు, గుత్తుల వీరన్న శెట్టి తదితరులు పాల్గొన్నారు.

5న శెట్టిబలిజ ఆత్మీయ సమావేశం



కేశవరంలో ఆహ్వాన పత్రాలను అందజేసిన శెట్టిబలిజ సంఘ పెద్దలు

మండపేట: మండపేట పట్టణంలో ఈ నెల 5వ తేదీన శెట్టిబలిజ సంఘీయుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు శెట్టిబలిజ సంఘ నాయకులు పిల్లి గనేశ్వరరావు, పెంకే గంగాధర్, పిల్లి శ్రీనివాస్, యాండ్ర బుజ్జిలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం వారు మీడియాతో మాట్లాడారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుకు మద్దతుగా మండపేటలో సంఘీయుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. సాయంత్రం 5 గంటలకు మండపేట పట్టణంలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సమావేశానికి మండలంలోని 12 గ్రామాల్లో వున్న శెట్టి బలిజలను ఆహ్వానిస్తున్నామని చెప్పారు. గురువారం కేశవరం, ద్వారపూడి, పాలతోడు, ఇప్పనపాడు, జెడ్.మేడపాడు, మెర్నిపాడు గ్రామాలకు వెళ్లి ఆహ్వాన పత్రికను అందించామన్నారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు పిల్లి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లి గణేశ్వరరావు, శెట్టబలిజ సంఘం పెద్దలు మేడిశెట్టి సూర్యబాస్కరరావు, సూరంపూడి సత్య ప్రసాద్, కాదా శ్రీనుబాబు, ఇళ్ల నరసింహమూర్తి, చిట్టూరి సూరిబాబు, యాండ్ర ప్రభాకరరావు(బుజ్జి), చొల్లంగి గోవిందు, కుక్కల శ్రీనివాస్, పిల్లి రాజు, కుక్కల తిరుమలరావు, వల్లు ప్రశాంత్ తదిరులు పాల్గొన్నారు.

ప్రాణం ఉన్నంత వరకూ వైఎస్సార్ సీపీతోనే..



వైఎస్సార్ సీపీకి మద్దతుగా నినాదాలు చేస్తున్న కృష్ణారెడ్డి తదితరులు

కాజులూరు: తన ప్రాణం ఉన్నంత వరకు వైఎస్సార్ సీపీలోనే కొనసాగుతానని కాజులూరు మండలం పల్లిపాలేనికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు, గ్రామ కమిటీ అధ్యక్షుడు బిళ్లకుర్తి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం పార్టీ నాయకులతో కలసి విలేకరులతో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ తాను రామచంద్రపురం పార్టీ ఆఫీసుకు జెండాలు తెచ్చుకునేందుకు వెళ్లానన్నారు. ఆ సమయంలో కుయ్యేరుకు చెందిన పరిచయస్తుడు తనతో చిన్న పని ఉందని చెప్పి, తన వెంట కారులో తీసుకెళ్లాడన్నారు. టీడీపీ అభ్యర్థి ప్రచారం చేస్తున్న ప్రాంతానికి తీసుకెళ్లి, తనను తమ పార్టీలోకి రమ్మని కోరుతూ, బలవంతంగా తన మెడలో ఆ అభ్యర్థి వారి కండువా వేసి ఫొటో తీసుకున్నారన్నారు. సోషల్ మీడియాలో దీన్ని వైరల్ చేస్తుండటంతో తాను తీవ్ర ఆవేదనకు గురయ్యానన్నారు. తనకు పార్టీ మారే ఆలోచన లేదన్నారు. దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంటే తనకు అమితమైన ఇష్టమన్నారు. టీడీపీ నాయకులు తనపై తప్పుడు ప్రచారం మానుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీను, స్థానిక సొసైటీ చైర్మన్ బిళ్లకుర్తి రామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తోట విజయానికి సైనికుల్లా పని చేయాలి

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పాపారాయుడు



బూత్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ నేత పాపారాయుడు

మండపేట: మండపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు విజయానికి కార్యకర్తలతో పాటు బూత్ కమిటీ సభ్యులు సైనికుల్లా పని చేయాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడు పిలుపునిచ్చారు. ఏడిదలో వైఎస్సార్‌సీపీ బూత్ కమిటీ సభ్యులతో ఆయన సమీక్ష నిర్వహించారు. సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. త్రిమూర్తులుకు బారీ మెజారిటీ చేకూర్చడానికి అంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వుండమట్ల శ్రీనివాస్, వైస్ ఎంపీపీ పసుమర్తి నాగేశ్వరరావు(నాగబాబు), వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పలివెల సుధాకర్, సొసైటీ అధ్యక్షుడు రామిశెట్టి శ్రీహరి, ఎంపీటీసీలు పట్నాల నాగబాబు, తాతపూడి ఉషశ్రీరాజేష్, నాయకులు వల్లూరి రామకృష్ణ, వాసిరెడ్డి అర్జున్, బూరిగ జానీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పింఛను కోసం పాట్లు



ద్రాక్షారామలో యూనియన్ బ్యాంకు సేవా కేంద్రం వద్ద అగచాట్లు పడుతున్న వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు

రామచంద్రపురం రూరల్: ప్రతినెలా ఇంటి పట్టునే వలంటీర్ల ద్వారా పింఛను అందుకునే లబ్ధిదారులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు వల్లే తమకు ఈ గతి పట్టిందని అవ్వాతాతలు, దివ్యాంగులు, వితంతువులు మండిపడుతున్నారు. వలంటీర్ల సేవలు ప్రజలకు అందకుండా చేయడంతో, పింఛన్లను లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు జమ చేశారు. దానిని తీసుకోవడానికి మండుతున్న ఎండల్లో నానా అగచాట్లు పడుతూ ఉసూరుమంటూ బ్యాంకుల వద్ద వస్తున్నారు. బ్యాంకుల వద్ద, బ్యాంకు సేవా కేంద్రాల వద్ద బారులు తీరుతున్నారు. వారి ఇబ్బందులను చూసిన వారంతా విపక్షాల చర్యలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ

మండపేట: బతుకు తెరవు కోసం ఎండను కూడా లెక్క చేయకుండా పనిచేస్తున్న చిరు వ్యాపారులకు వాసవీ వనిత క్లబ్ గొడుగులు అందించి ఔదార్యాన్ని చాటుకుంది. గురువారం వనిత క్లబ్ అధ్యక్షురాలు కాళ్లకూరి శాంతి, ఐపీసీ బోడా వీర్రాజులు కలిసి కలువపువ్వు సెంటర్, పట్టణంలోని వీధుల్లో ఉన్న వ్యాపారాలకు పెద్దసైజులో ఉండే గొడుగులను పంపిణీ చేశారు. దీంతో చిరు వ్యాపారులు కృతజ్ఞులు తెలిపారు.